## ఎస్‌టి సాధన కొరకు శాంతియుత నిరసన



సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు దృశ్యం

**పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తో శాంతి యుత నిరసన కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి.సి.గంగన్న తెలియజేశారు. ఆయన పుట్టపర్తిలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెల 09వ తేదిన ఆదివారం వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గ కేంద్రంలోను మరియు గ్రామ పంఆచయతీ కేంద్రాల్లోనూ వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహాల వద్ద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం విజయవాడలో ధర్నాచౌక్ వద్ద రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు సత్యగ్రహ దీక్షకులు కోనాపురం ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అక్టోబర్ 2న ప్రారంభమైన సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు బీడుపల్లి లక్ష్మినారాయణ, కర్ణాటక నాగేపల్లి రామచంద్ర, కోవెలగుట్టపల్లి ప్రసాదన, పుట్ల గంగాద్రి, అగ్రహారం నరసింహులు, డిష్ సత్తి, బ్రాహ్మణపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు తరచూ వైద్యపరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), అక్టోబర్ 07, ప్రభాతవార్త**

గర్భవతులు, బాలింతలు బలమైన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు తరచూ వైద్యపరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని వైద్యాధికారిణి జోత్న్న సూచించారు. శుక్రవారం పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాచువారిపల్లి గ్రామంలో గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులకు పౌష్టికాహారం యొక్క విశిష్టత, మానవ శరీరానికి అవసరమైన పోషకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి జోత్న్న మాట్లాడుతూ గర్భవతులు తరచూ ఆసుపత్రిని సందర్శించి పరీక్షలు చేయించుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తద్వారా వ్యాదినిరోధక శక్తి పెరిగి అంటు వ్యాధుల నుండి రక్షించబడతారన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ నగేష్, సూపర్‌వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పి రాధ, ఆరోగ్య కార్యకర్త రాధమ్మ, అంగన్‌వాడీ టీచర్ వెంకటనారాయణమ్మ, ఆశా కార్యకర్త సునంద, నాగరత్నమ్మ, అంగన్‌వాడీ ఆయా వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి ఘన స్వాగతం



మంత్రికి స్వాగతం పలుకుతున్న వాల్మీకి సంఘం నాయకులు దృశ్యం

**కొత్తచెరువు, అక్టోబర్ 07, ప్రభాత వార్త :** శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి, పారిశ్రామిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాంకు కొత్తచెరువుకు చెందిన వాల్మీకి సంఘం నాయకులు పుట్టపర్తిలోని శాంతిభవన్ అతిథిగృహంలో ఘనంగా స్వాగతం పలికినట్లు తెలియజేశారు. పుట్టపర్తి పుడా ఛైర్ పర్సన్ లక్ష్మినరసమ్మ, మాజీమండల కన్వీనర్ గంగాద్రి ఆధ్వర్యంలో గజమాలతో మంత్రిని సత్కరించడం జరిగిందన్నారు. పెనుకొండకు చెందిన రాష్ట్ర వాల్మీకి నాయకులు రథయాత్ర రామచంద్ర, మంత్రి జయరాంకు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. బుక్కపట్నం మండలం అగ్రహారం గ్రామ సర్పంచ్ నాగేంద్రమ్మ, వైఎస్ఆర్‌సిపి నాయకులు నరసింహులు, స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి జయరాంలకు భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటాన్ని అందించి పుష్పగుచ్ఛాలు, శాలువలతో సత్కరించారు.

## పని ప్రదేశాల్లో బోర్డులు పెట్టకుండానే బిల్లులు చేసుకున్నారు..!

**-రూ.6.7 లక్షలు మాత్రమే దుర్వినియోగం జరిగిందని తేల్చిన సామాజిక తనిఖీ-రికార్డుల నిర్వహణ సక్రమంగా లేని కారణంగా రూ.46వేలు ఫెనాల్టీ-ప్రజావేదికలో లోటుపాట్లను బయటపెట్టిన సామాజిక తనిఖీ బృందాలు-కొండను తవ్వి ఎలుకలు పట్టినట్లు రూ.20.15 కోట్ల విలువైన పనుల్లో తేల్చిందిదే?**



సామాజిక తనిఖీ ప్రజా వేదిక దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** పని ప్రదేశాల్లో పని వివరాలు తెలిపే బోర్డులు పెట్టకుండానే బిల్లులు చేసుకున్నారని తత్ఫలితంగా 6.72 లక్షల రూపాయలు దుర్వినియోగం అయిందని తేల్చి, మస్టర్‌లో తప్పులు జరిగాయని 16,034 రూపాయలు మాత్రమే రికవరీ చేయడం, 46,000 రూపాయలు మాత్రమే ఫెనాల్టీ విధించడం విమర్శలకు తావిస్తోంది. ఉరవకొండ మండలంలోని 18 పంచాయతీల పరిధిలో 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించి 20,15,95,361 రూపాయల వ్యయంతో జరిగిన 1,865 పనులను తనిఖీ చేసిన సామాజిక తనిఖీ బృందాలు నిగ్గుతేల్చిన అక్రమాలను చూసిన వారందరూ నివ్వెరబోతున్నారు. 15, 16వ విడతల సామాజిక తనిఖీల ప్రజావేదిక శుక్రవారం పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో జరుగగా వాటర్‌షెడ్స్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, డీవీఓ రమణారెడ్డి, ఏపీడీ రమేష్‌బాబు, విశ్రాంత ఏపీడీ పక్కీరప్ప, అంబుడ్స్‌మెన్ మధుసూదన్, ఎంపీడీఓ అమృత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. కొండను తవ్వి ఎలుకలు పట్టినట్లు మాత్రమే అవగాహనతో సామాజిక తనిఖీ జరిగిందని అనేక అవినీతి అక్రమాలు బయటపడినా ఒత్తిడిలకు తొలగ్గి వివిధ అంశాల్లో రికవరీలు తగ్గించినట్లు సమాచారం. ఈ కార్య క్రమంలో సామాజిక తనిఖీ ఎస్ఆర్‌పీలు పి.రవి, డి.మురద్, ఉపాధి హామీ ఏపీఓ విమల తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిభిరంను సద్వినియోగం చేసుకోండి

**- రోటరీ క్లబ్ ప్రతినిధులు**

**ధర్మవరం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని కోట మున్సిపల్ స్కూల్‌లో ఈ నెల 9వ తేది ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు ఉచిత కంటి వైద్య శిభిరంను నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు కృష్ణమూర్తి, రామకృష్ణ, కోశాధికారి జయసింహా, క్యాంపు చైర్మన్ నరేంద్రరెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ శిభిరం రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ శంకర కంటి ఆసుపత్రి బెంగుళూరు వారిచే నిర్వహించబడుతుందని తెలిపారు. కంటి చికిత్సలకు విచ్చేయువారు 3 ఆధార్ జిరాక్స్ ప్రతులు, మూడు రేషన్ కార్డు లేదా ఓటర్‌కార్డు జిరాక్స్ ప్రతులు, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను వెంట తీసుకుని రావాలని తెలిపారు. శిభిరం దాతలుగా కీ.శే.బండారు నారాయణమ్మ, బండారు శివయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు బండారు శ్రీనివాసులు, బండారు రత్నమ్మలు వ్యవహించడం జరుగుతుందన్నారు. బెంగుళూరు కంటి ఆపరేషన్ కొరకు రవాణా సౌకర్యముగా దాతలు కీ.శే.పుల్లకిరెడ్డి కుమారుడు రామచంద్రారెడ్డి, వారి మిత్ర బృందం వ్యవహారించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి దానంపై అవగాహన చేసుకుని, నేత్రదానం చేసి ప్రాణదాతలు కావాలని అప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ అధ్యక్ష, కార్యదర్శిలు జయశ్రీ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరించాలి

**-ఉరవకొండలో నియోజకవర్గ వాల్మీకుల ఆందోళన**



వాల్మీకుల సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా ఉరవకొండ తహాశీల్దార్ కార్యాలయంవద్ద వాల్మీకి నాయకుల ఆందోళన

**ఉరవకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ప్రభుత్వం వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరించాలని ఉరవకొండ నియోజకవర్గ వాల్మీకి నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, ఇంద్రావతి ఓబులేసు, సురేంద్ర, శ్రీకాంత్ వర్మ, కుమార్‌స్వామి, ప్రసాద్ తదితరులు డిమాండ్ చేశారు. ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ డిమాండ్‌తో విజయవాడ ధర్నా చౌక్‌లో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం, వాల్మీకి జేఏసీల ఆధ్వర్యంలో బోయ ఈశ్వరయ్య తదితరులు చేపట్టిన వాల్మీకుల సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా శుక్రవారం వాల్మీకి నాయకులు పట్టణంలోని స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వాల్మీకులను గిరిజనులుగానే పరిగణించి ఎస్టీ జాబితాలోనే చూపబడేదని అయితే ప్రాంతీయ వ్యత్యాసాలు సృష్టించడం ద్వారా వాల్మీకి లేదా బోయలు అన్యాయానికి గురయ్యారన్నారు. 2017లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులకు జరిగిన అన్యాయాన్ని సరిచేస్తూ ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ నివేదికలను రాష్ట్ర మంత్రి మండలిలో తీర్మానించి రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణంను అమోదింపజేసి కేంద్రానికి పంపారని వివరించారు. ఆందోళన అనంతరం తహాశీల్దార్ ఎస్.బ్రహ్మయ్యకు వినతిపత్రం అందించారు.

## కీటక జనిత వ్యాధుల నివారణకు డ్రై డే తప్పక పాటించండి

**ఉరవకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా నివారణకు డ్రై డే పాటించాలని రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సీహెచ్‌ఓ వి.నాగరంగయ్య, సూపర్‌వైజర్ శ్రీధర్‌మూర్తి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఇంట్లోని నీటినిపడవేసి పాత్రలనుకడిగి ఆరబెట్టి కొత్తనీటిని పట్టుకోవడం, ఇంటిపరిసరాల్లో నీటినిల్వలు లేకుండా చూడటం గురించి వివరించారు. పగలు కుట్టే టైగర్ దోమవల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని దోమ పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వినియోగించాలని, పిల్లలను పాఠశాలలు పంపే సమయంలో ఒడోమాస్ క్రీములు ఒంటికి రాయాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలని సొంత వైద్యం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో 104 సంచార వైద్య వాహనం వైద్యాధికారి డాక్టర్ భావన, ఎంపీహెచ్ అనూష, ఎంఎల్‌హెచ్‌పీ హెబ్సిబా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇకెవైసి కోసం ఇక్కట్లు

**అగళి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఐదు సంవత్సరాల వయస ఉస లోపు పిల్లలకు ఆధార్ చేయడంతోపాటు ఫోన్, ఆధార్‌ను లింక్ చేయడం, ఇకెవైసి చేయడం, క్రాప్ బుకింగ్ అయిన తర్వాత ఇకెవైసి చేయడం ఇకెవైసి కోసం వారి వేలి ముద్రలను తీసుకోవడానికి పోస్టాఫీస్ వద్ద ప్రజలు వందల్లో గుమిగూడి ఉంటారు. పోస్టాఫీస్ కూడా చిన్నది కావడంతో ఇరుకుగా, ఏకంగా రోడ్డుపైనే ఇకెవైసి చేస్తున్నారు. ఇకెవైసి చేసుకుంటేనే ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఖాతాల్లోకి చేరుతాయన్న ఉద్దేశ్యంతో లబ్దిదారుని ఖాతా నెంబర్, ఆధార్, ఫోన్ నెంబర్లను అనుసంధానం చేసి ఇకెవైసి చేయించడం కోసం ప్రజలు ఎగబడుతున్నారు. ముఖ్యంగా అమ్మఒడి, ఆసరా, చేయూత, చేదోడు, జగనన్న విద్యాదీవెన, సవతి దీవెన, పంట రుణాలు, సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్, పిఎం కిసాన్ సమ్మాన్ యోజన ఇలా ప్రతి పథకానికి లబ్దిదారుల ఖాతా నెంబర్, ఆధార్ నెంబర్లు, ఫోన్ నెంబర్ల అనుసంధానం, వేలి ముద్రలు అవసరం ఉన్నందున ఇకెవైసి కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. మండలంలో 13 పంచాయితీలు ఉంటే మండల కేంద్రంలో మాత్రం అన్ని పంచాయితీల వారు ఇకెవైసి కోసం నిరీక్షిస్తున్నారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఇకెవైసి పనులను ప్రజలకు అందించాలని ఇకెవైసి నమోదు చేసే కేంద్రాలను,సిబ్బందిని పెంచి ప్రజలకు సేవలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు అందేలా చూడాలి

**- వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి**



మాట్లాడుతున్న ఏఓ చెన్న వీరస్వామి

**ధర్మవరం, అక్టోబర్ 7 ప్రభాత వార్త :** ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు అందేలా చూడాలని వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి పేర్కొన్నారు. సందర్భంగా మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో గ్రామ వాలెంటీర్లకు వ్యవసాయంతోపాటు వాటి అనుబంధ శాఖల పథకాల మీద ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఆర్‌బికెకు ఒక వాలెంటీర్‌ను ప్రభుత్వం నియమించడం జరిగిందని వీరికి మండల వ్యయసాయ అధికారి చేదోడు వాదోడుగా ఉంటూ, వ్యవసాయ పథకాలు, ఈ క్రాప్ట్ బుకింగ్, ఉచిత పంటల భీమా, రాయితీ విత్తన పంపిణీ, ఎరువుల పంపిణీ, ఇన్‌ఫుట్ సబ్సిడి, పొలంబడి మీద అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఖరీఫ్ 2022 క్రాప్ట్ బుకింగ్ 44వేల ఎకరాలు 12,759 మంది రైతులకు చేయడం జరిగిందన్నారు. ప్రతి రైతు ఈకెవైసి తమకు సంబంధించిన ఆర్‌బికెలో ఈ నెల 10వ తేదిలోపు నమోదు చేసుకుంటే వారికి గ్రాఫి ఇన్సురెన్స్ పథకము వర్తిస్తుందన్నారు. రైతులకు కావలసిన ఎరువులు ఆర్‌బికెలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా 0 వడ్డీ పంట రుణాల విషయంలో లక్షలోపు పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో లోను రెన్యూవల్ చేసిన వారికి క్రాప్ బుకింగ్ చేసిన వారికి వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడిఏ హెచ్ వీరభద్రయ్య, వెటర్నరీ డాక్టర్ శేఖర్, సిరికల్చర్ ఆఫీసర్ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**-ఉరవకొండలో విస్తృతంగా ప్రచారం చేసిన సీపీఐ నాయకులు**

**ఉరవకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఈనెల 14 నుండి 18 వరకు విడజయవాడలో జరిగే సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఈమేరకు మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జాతీయ మహాసభలకు పార్టీ అగ్రనేతలందరూ హాజరవుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పలు కీలక నిర్ణయాలు, తీర్మాణాలు జరుగబోతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి జి.వన్నూరుసాబ్, మండల కార్యదర్శి తలారి మల్లి, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, నాయకులు హనుమంతు, చక్రధర్, గంగాధర్, చిన్నరాయుడు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండలో ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

## తేదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న సత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డికి మద్దతుగా ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షుడు పార్థసారధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో బాలాజీ నగర్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ తరుపున పోటీ చేసే ఎమ్మెల్సీ అభ్యర్థికి అఖండ మెజార్టీ చేకూర్చడానికి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగు యువత ముందుండాలని దిశ నిర్దేశం చేశారు. ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతంచేయాలని వారు కోరారు. ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో స్తానిక తేదేపా నాయకులు, కార్యకర్తలు, టీఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి, తెలుగు యువత, అన్ని అనుబంధ విభాగాల నాయకులు తప్పకుండా డిగ్రిపాస్ కాబడిన ప్రతి ఒక్కరినీ పట్ట భద్రుల ఓటరు నమోదు చేయించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ పట్టణ అధ్యక్షులు మనోహర్, నరసింహరాజు, హనుమంతు, శ్రీనివాసులు, శీనప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్లు, డిష్ నాగరాజు, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, ఈశ్వర్; వైస్ చైర్మన్ నాగరాజు, వెంకట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిగుండ మహోత్సవం

**అగళి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మధూడి పురాతన వీరభద్ర స్వామి అగ్నిగుండ మహోత్సవం శుక్రవారం సాయంత్రం వీరభద్ర స్వామి దేవాలయం ముందు ఘనంగా జరిగింది. కొన్ని దశాబ్దాలుగా ఈ అగ్నిగుండ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దసరా, నవరాత్రి ఉత్సవాల అనంతరం ఈ మహోత్సవం జరగడం ఆనవాయితీ. అగ్నిగుండంలో తిరిగితే దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని, వివాహం కానివారికి జరుగుతాయని, దరిద్రాలు పోయి ఐశ్వర్యాలు సిద్దిస్తాయని భక్తుల విశ్వాసం. ఈ ఉత్సవంలో పూజాలు ఉపవాస దీక్షతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్వాములు వీరభద్రస్వామికి ఈ ఉపవాస దీక్ష అనంతరం పూజలు నిర్వహించి ముందుగా వారు అగ్నిగుండంలో ప్రవేశిస్తారు. అనంతరం భక్తులు వేలాదిగా నిరీక్షించి అగ్నిగుండ మహోత్సవంలో తిరుగుతారు. ఈ మహోత్సవం అనంతరం భక్తులకు ఆలయమండలి వారు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. శనివారం తెల్లవారు జామున వీరభద్రస్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తారు.

**ఘనంగా రంగనాథస్వామి హారతులు :** మండల పరిధిలోని నర్సాంబుది గ్రామంలో వెలిసిన పురాతన రంగనాథస్వామి ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దసరా పండుగ అనంతరం రంగనాథస్వామి ఉత్సవాన్ని ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తారు. గ్రామం మొత్తం వేకువ జామునే స్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ముఖ్యంగా మహిళలు రంగనాథస్వామికి హాజరతులు పట్టి పూజల్లో పాల్గొంటారు. మహా మంగళ హారతి, పంచామృతాభిషేకం అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. విశేష సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి భక్తులు హాజరయ్యారు.



## ప్రొటెక్ట్ హ్యాండ్‌లూమ్ సేవ్ హ్యాండ్లూమ్ వీవర్స్

**- ధర్మవరంలో ప్రారంభమైన చేనేత చైతన్య యాత్రలు**





చేనేత చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

**ధర్మవరం క్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ప్రభుత్వ అనాలోచిత విధానాల పర్యవసానమే చేనేత పరిశ్రమ సంక్షోభానికి చేనేత కార్మికుల బలవన్మరణాలకు కారణమని ఎపిసికెఎస్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి ఆరోపించారు. ధర్మవరంలో చేనేత చైతన్య యాత్రలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం ప్రాంతంలో 11వేల చేనేత కుటుంబాలు ఈ పరిశ్రమపై ఆధార పడి జీవిస్తున్నాయి. పట్టణంలో కొంత మంది పవర్‌లూమ్ మగ్గాలు వేసిచేనేత చట్టాన్ని యదేచ్ఛగా ఉల్లంగిస్తున్నా జిల్లా కలెక్టర్‌గా కాకుండా పవర్‌లూమ్స్ యూనియన్ లీడర్‌గా వ్యవహారి స్తున్నారుతప్ప చట్టం అమలుకు ఏ మాత్రం చర్యలు తీసుకోలేదని ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని చేనేత కార్మికులను సంఘటితం చేయడం ద్వారా ప్రభుత్వం ప్రబుత్వ అధికార్ల కళ్లు తెరిపించడానికి చేనేత చైతన్య యాత్రలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. చేనేత రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని రాష్ట్రపతికి పోస్టు కార్డు పంప డం జరుగుతుందని, చేనేతపై జియస్‌టి రద్దు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంను ధర్మవరంలో ఏర్పాటు చేయాలని ప్రతి చేనేత కార్మికునికి లక్ష రూపాయల ముద్రారుణం, ప్రతి మగ్గమున్న ఇంటికి 150 యూనిట్లు ఉచిత విద్యుత్, ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియో, సిల్క్ సబ్సిడి పునరుద్దరణ, అర్హులైన చేనేత కార్మికుల కుటుంబాలకు మూడు సెంట్లు స్థలంలో ప్రభుత్వమే ఇల్లు నిర్మించి వ్వాలని ధర్మవరం చేనేత క్లస్టర్ మంజూరు వంటి డిమాండ్లతో ఈ చైతన్య యాత్రలు జరుగుతాయని మధ్యలో ఇతర ఆందోళనా కార్యక్రమాలు కూడా రూపకల్పన చేస్తామని 2023 ఆగస్టు 7 వరకు ఈ యాత్రలు జరుగుతాయని తెలిపారు. చేనేత కార్మి సంఘం తాలూకా కార్యదర్శి వెంకటనారాయణ మాట్లాడుతూ.. ధర్మవరంలో చేనేత వ్యవస్థను కొంత మంది బడా వ్యాపారులు తన కబంధ హస్తాలలో పుంచుకుని కుట్ర పూరిత చర్యలకు పూనుకొంటుండడం వల్ల చేనేత కార్మికుల ఉపాధి సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని కార్మికులు ఇప్పుడు మేలుకోకపోతే పెద్దమూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మి సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, చేనేత కార్మిక సంఘం క ఆర్యవర్గ సభ్యులు ఆది నారాయణ శ్రీధర్ బాల రంగయ్య, గంగాధర నాగభూషణ, శివ, శ్రీనివాసులు, నాగరాజు, నారాయణస్వామి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలి

**- వైకాపా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో మానవ హారం**



మావన హారం నిర్వహిస్తున్న మహిళలు

**పెనుకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** తనకల్లు మండలం ఎర్రబెల్లి గ్రామానికి చెందిన సంధ్యారాణి ఆత్మహత్యకు ప్రేరేపించిన తెలుగు దేశం పార్టీ నాయకుడు రాళ్లపల్లి ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైకాపా ఆధ్వర్యంలోకొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ మానవ హారం నిర్వహించారు. ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలంటూ పొదుపు సంఘాల మహిళలు కొవ్వొత్తుల చేతపట్టుకుని అంబేద్కర్ సర్కిల్ వద్దకు ర్యాలీగా వచ్చారు. ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, పొగాకు రామచంద్ర, పట్టణ పార్టీ కన్వీనర్ వాల్మీకి నరసింహులు, బోయ బాబు, శ్రీరాములు, రామాంజినేయులు, ఇతర వైకాపా కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి ఇంతియాజ్ సస్పెండ్



శ్రీ సత్యసాయిజిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి

**పెనుకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** తనకల్లు మండలం ఎర్రబెల్లి గ్రామానికి చెందిన సంధ్యారాణి ఆత్మహత్యకు ప్రేరేపించిన నల్లచెరువు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి ఇంతియాజ్‌ను తెలుగు దేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శ్రీ సత్యసాయిజిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి తెలిపారు. తెలుగు దేశం పార్టీ క్రమశజక్షణకు మారుపేరని, ఇటువంటి దురదృష్ట సంఘటన జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సంధ్యారాణి ఆత్మహత్యకు ముందు తన చావుకు ఇంతియాజ్ కారణమని సెల్ఫి తీసుకుని ఆత్మహత్య చేసుకుందని, పోలీసులు ఈ కేసును త్వరితగతిన విచారించి సంధ్యారాణి కుటుంబ సభ్యులకు న్యాయంచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంధ్యారాణి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## భారీ వర్షానికి రోడ్డు నీట మునిగింది.. ప్రత్యమ్నాయ రోడ్డువేయాలని నిరసన



తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన దృశ్యం

**అమరావురం, అక్టోబర్ 07 ప్రభాతవార్త :** అమరాపురం నుంచి బంగారు పాళ్యాంకు వెళ్లడా నికి ఏర్పాటు చేసిన తారు రోడ్డు చెరువు లో భారీ నీరు చేరడం ద్వారా నీటిలో మునిగిందని ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన ప్రజలు హెచ్. వీరలింగప్ప, ఎం. మల్లేశ్వర, యంజారప్ప, జయరామప్ప, సన్నీరప్ప, నాగరాజప్ప, సుబాని తదితరులు గ్రామ ప్రజల సమక్షంలో తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేసి తహాశీల్దార్ సురేష్ కుమార్‌కు, ఎంపిడివో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినతుల అందజేశారు. పారిశుద్ధ్యం కారణంగా తారు రోడ్డు నీటిలో మునిగిపోవడంతో బంగారు పాళ్యానికి అమరాపురం నుంచి కనీసం కాలినడకన గానీ, ద్విచక్రవాహనాలు వెళ్లడానికి ఆవకాశం లేదన్నారు. ప్రస్తుతం హలుకూరు మీదుగా అమరాపురానికి వస్తున్నామని అధికారులు స్పందించి మా గ్రామానికి రోడ్డు సౌకర్యం చూపాలని విన్నవించారు.

## వక్క మొక్కలను పరిశీలించిన టీడీపీ నాయకులు



వక్క మొక్కలను పరిశీలిస్తున్న దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి పెంచిన వక్క మొక్కలను తెలుగుదేశం పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు, బి.కె. పార్థసారతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డా. శ్రీనివాసమూర్తిలు అమరాపురం మండల కన్వీనర్ శివరుద్రప్ప సమక్షంలో మొక్కలను పరిశీలించారు. వక్క మొక్కల స్థితి గతులను వక్క తోట పెంపకం ద్వారా ఈ ప్రాంత రైతులకు వచ్చే లాభాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వక్క రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా వక్క మార్కెటును ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేయాలని రైతులు కోరారు.

## గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోండి



ఓటరు నమోదు దృశ్యం

**అమరావురం, అక్టోబర్ 7 ప్రభాత వార్త :** మండల పరిధిలోని హాలుకూరు గ్రామ సచివాలయం నందు గ్రాడ్యుయేట్స్ ను కలిసి ఓటు నమోదు చేసుకోవడంతోపాటు ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఎంపిపి కెంకెర ఈరన్న, జెడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి, వైస్ ఎంపిపిలు కృష్ణమూర్తి, రంజీత్‌కుమార్‌లు కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును త్వరితగతిన పూర్తి చేయటానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులుశివలింగప్ప, మైలారప్ప, అమ్రేష్ బాబు, శంకర్, దివాకర్, రాంమూర్తి, పేలుబండ మంజు పాల్గొన్నారు.

## పింఛన్ రాక వృద్దురాలు అవస్థలు

**రొద్దం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి జిల్లా రొద్దం మండలానికి చెందిన శేషాపురం గ్రామ వృద్దురాలు(83) గంగమ్మకు 15 సంవత్సరాల నుంచి వస్తున్న వృద్ధాప్య పింఛన్ గత మూడు సంత్సవాల నుంచి నిలుపుదల చేశారని.. అన్ని అర్హతలు ఉన్న పత్రాలను సచివాలయంలో అధికారులకు ఇచ్చినప్పటికి ఏమాత్రం చొరవ తీసుకోలేదని వృద్దురాలు ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్, ఉన్నాతాధికారులు స్పందించి పింఛన్ వచ్చేలా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని వృద్దురాలు గంగమ్మ కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే.. రోగాలు ధరి చేరవు

**-పరిసరాల పరిశుభ్రత..సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**రొద్దం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మలేరియా అధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వాతావరణం ప్రభావం వల్ల సీజనల్ వచ్చే ప్రమాదం ఉందని.. పరిసరాల పరిశుభ్రత.. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రాలను అలాగే గ్రామ సచివాలయ వార్డు పరిధిలో ఉన్న స్కూల్స్‌లోని విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రాథమిక ఆర్యోగ్య వైద్యాధికారి జగదీష్‌బాబు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయడానికి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీహెచ్‌ఓ, ఎంహెచ్‌ఓ, సూపర్‌వైజర్స్, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 10లోగా రైతులు ఈకెవైసి చేయించుకోవాలి



రైతులతో ఈకెవైసి చేయిస్తున్న వ్యవసాయ అధికారి

**గుడిబండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండలంలో పంట నమోదు చేసుకున్న రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గుడిబండ మండలంలో 9360 మంది రైతులు 21070 ఎకరాల్లో పంట నమోదు చేసుకున్నారని వారందరూ తప్పనిసరిగా ఈకెవైసి చేసుకోవాలని తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి బయోమెట్రిక్ ద్వారా ఈ నెల 10వ తేది లోపు ఈకెవైసి చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా పంట మద్దతు ధర, క్రాప్ ఇన్సురెన్స్, సున్నా వడ్డీ వంటి పథకాలకు ఈకెవైసి తప్పనిసరి అని అన్నారు.

## విత్తనశుద్ధితో పంటలు దిగుబడి ఆశాజనకం

- డీన్, ప్రధాన శాస్త్రవేత్త సంపత్

కదిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త

రైతులు సాగుచేసే ఏ పంటకైనా విత్తనశుద్ధి బాగా చేసుకుంటే అధిక దిగుబడి సాధ్యమవుతుందని వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, డీన్ డాక్టర్ సంపత్‌కుమార్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్థానిక వ్యవసాయ పరిశోధా కేంద్రంలో శుక్రవారం ఘనంగా విత్తన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కదిరి, తలుపుల, నల్లచెరువు మండాలలకు చెందిన అభ్యుదయ రైతుల సమక్షంలో విత్తనశుద్ధి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంపత్‌కుమార్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను వాడుకోవాలని సూచించారు. విత్తుకొద్ది పంట అన్న సామెతను గుర్తెరిగి రైతులు మసలుకోవాలన్నారు. కల్తీలేని 90 శాతం వరకూ ఒకే జాతికి చెందిన విత్తనరకాలు ఉండడం, 95 శాతం వరకూ మొలకెత్తే విత్తనాలు వాడకం వల్ల 50 శాతం వరకూ రైతులు పంటలో విజయం సాధించినట్లేనన్నారు. కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో గత కొన్ని ఏళ్ళుగా నాణ్యమైన విత్తనాన్ని అన్ని రాష్ట్రాలకు అందించి అధిక దిగుబడి సాధించడంలో కీలక పాత్ర పోషించడం కదిరికే గర్వకారణం అన్నారు. దేశం వ్యాప్తంగా 60-70 శాతం వేరుశనగ విత్తనాలకు కదిరివైపు చూస్తున్నారన్నారు. కదిరి ప్రాంత రైతుల భాగస్వామ్యంతోనే ఈ పరిశోధనా కేంద్రానికి ఈ ఘనత వచ్చిందన్నారు. ప్రతి యేటా 5 వేల క్వింటాళ్ల విత్తనాలు ఇక్కడే ఉత్పత్తి జరుగుతోందని మరో శాస్త్రవేత్త వెంకటరమణ పేర్కొన్నారు. అతి ప్రాచీన కాలపు ఎంతో విలువైన వంగడాలు అంతరించి పోకుండా ఎప్పటికప్పుడు పరీక్షలను తమ పరిశోధనలో పరిరక్షించు కుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఖాద్రీశుని అన్నదాన పథకానికి విరాళం

కదిరి టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



చైర్మెన్‌కు విరాళం అందచేస్తున్న తహశీల్దార్ కుటుంబ సభ్యులు

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రీ లక్ష్మినరసింహాస్వామి అన్నదాన పథకానికి హైదరబాద్ వాస్తువ్యులైన మురళీధర్ వారి కుటుంబ సభ్యులు తాళ్లపాక అన్నపూర్ణమ్మ, తాళ్లపాక శేషగిరిరావు జ్ఞాపకార్థం రూ 2,116 లక్షల విరాళాని న్ని సమరి ్పంచారు. ఈ సందర్భంలో తహశీల్దార్ నటరాజరావు అయన సతీమణి చేతుల మీదుగా ఈ విరాళాన్ని అందచేశారు. అనంతరం వీరికి ఆలయ పాలకమండలి చైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష ్ణ స్వామి వారి ఆలయంలోనూ, అమ ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి చిత్రపటం శేషవస్త్రాన్ని తీర్థప్రసాదాలను అందచేశారు.

## వాలంటీర్‌లకు శిక్షణా కార్యక్రమం



వాలంటీర్‌లకు సూచనలు ఇస్తున్న అధికారులు

నంబులపూలకుంట, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

గ్రామ వాలంటీర్‌లకు శిక్షణా కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ సహాయకులు, వాలంటీర్‌లు, వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో తహసిల్దార్ రవినాయక్, ఎంపిడిఓ ఆదినారాయణల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించిన సూచనలు, సలహాలు ఇస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద ఒక వాలంటీర్, వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటు ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి వివిధ సబ్సీడీలు వారు వేసిన పంట వివరాలు, అంతేకాకుండా ప్రతి రైతు విత్తనం నుంచి వితన సేకరణ వరకు పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ వచ్చే విధంగా భూమి ఉన్న ప్రతి రైతు తన భూమిని బీడు పెట్టకుండా వచ్చే రుతువుల ఏదో ఒక పంట పెట్టడానికి అవగాహన కల్పించాలి, అలాగే ప్రతి రైతుకు పంటల గురించి వివిధ సబ్సీడిల గురించి ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తూ వారికి అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు యుగంధర్, హరి, నరసింహరెడ్డి, ప్రత్యూషా, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## వ్యవసాయదారుల సాగు వివరాలు సేకరించాలి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

11వ వ్యవసాయ గణన భూ కమతాల లెక్కింపులో భాగంగా వ్యవసాయ దారులు సాగు చేసిన పంటల వివరాలు, వారి చిరునామాలను సేకరించాలని తహశీల్దార్ శ్రీధర్ ఎన్యుమరేటర్స్, విఆర్‌ఓలను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం భూ కమతాల గణనపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ కమతాల లెక్కింపుపై వ్యవసాయ దారుల వాస్తవిక వ్యవసాయ కమతాలు, మహిళా రైతుల కమతాలు, షెడ్యూల్ తెగల కమతాల వివరాలు బహిర్గతమౌతాయన్నారు. ఈ గణన ద్వారా దేశవ్యాప్తంగా వ్యవసాయ అభివృద్ధికి పాటించవలసిన విధి విధానాలు రూపొందించేందుకు వెసులు బాటు కలుగుతుందన్నారు. సమావేశంలో ఎస్ఓ, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## నకిలీ పాసుపుస్తకాల, బినామీ భూములపై సిబిసిఐడి విచారణ చేపట్టాలి

కదిరి టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

తలుపుల మండల పరిధిలోని వేపమానిపేట పంచాయితీ పరిధిలోని నకిలీ పాసుపుస్తకాలు, బినామీ భూమలుపై సిబిసిఐడి అధికారులు విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. తలుపుల మండల పరిధిలోని నూతనకాలువ చెందిన ఒక మహిళ వేపమానిపేట పంచాయితీలో ప్రభుత్వ భూములను దొడ్డిదారిలో పాసుపుస్తకాలు చేయించుకుని ప్రభుత్వాన్ని మోసం చేస్తోందన్నారు. అంతేకాక ఆ భూమిలో ఆమెకు ఎలాంటి హక్కులేకునా న్ని యూనియన్ బ్యాంకులో సైతం బ్యాంకు రుణం తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో కూడా తలుపుల మండలంలో నకిలీ పట్టాదారు పుస్తకాలపై సిబిసిఐడి అధికారులు ఉక్కుపాదం మోపి దొంగ పాసుపుస్తకాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొంత మంది ఇదే పనిగా పెట్టుకుని నకిలీ పాసుపుస్తకాలను చేయించుకుని బ్యాంకుల్లో రుణాలను పొందుతున్నారన్నారు. వీటిపై సిఐడి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ భూములను, బ్యాంకులను కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## వాల్మీకి జయంతిని విజయవంతం చేయాలి

-వైసిపి నాయకులు జింకల వెంకటేష్

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

పట్టణంలోని గాంధీనగర్‌లోని శ్రీరాముని దేవాలయం ఆవరణలో ఆదివారం జరగనున్న శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు జింకల వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వాల్మీకి మహర్షి మానవ విలువలకు అర్థం చెప్పారన్నారు. అదేవిధంగా ఆయన సమాజానికి వావివరుసలు నేర్పించారన్నారు. పట్టుదల, సంకల్పం, సప్తర్షులు బోధించిన జ్ఞానము ఆయనను దుర్మార్గం నుండి సన్మార్గం వైపు నడిపించి వాల్మీకి మహర్షిగా మార్చిందన్నారు. రామాయణ గ్రంథకర్త వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు పట్టణంలోని వాల్మీకులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం సిపిఐ నాయకులు రంగయ్య, కావలి పెద్దయ్య, హనుమాన్ గ్రానైట్ వీరప్ప, మేస్త్రీ గంగయ్యల ఆధ్వర్యంలో జరుగుతుందని వెంకటేష్ తెలిపారు.

## ఎరువుల దుకాణంపై విజిలెన్స్ అధికారుల దాడులు

- దుకాణం సీజ్ చేసిన విజిలెన్స్



దుకాణాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ఎరువుల దుకాణంపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అయితే విజిలెన్స్ అధికారుల వచ్చారన్న సమాచారం అందుకున ్న సదరు షాపు యజమాని షాపును మూసివేసి తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకోవడం జరిగిందన్నారు. విజిలెన్స్ వ్యవసాయ శాఖ సిఐ వెంకటరమణ, అగ్రి విజిలెన్స్ అధికారి వాసుప్రకాష్, ఏఓ ఇలియాజ్ అహమ్మద్‌లు మాట్లాడుతూ దుకాణంలో అన్ని సక్రమంగా ఉన్నప్పుడు అధికారులను చూసి యజమానికి ఎందుకు షాపు మూసివేసి పరారయ్యాడో పలు అనుమానాలకు తావుఇస్తోందన్నారు. ఇలా డొంక తిరుగుడుగా యజమాని వ్యవహారశైలి చూస్తుంటే నకిలి పురుగుల మందులు, విత్తనాలు అమ్ముతున్నాడన్న అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. అంతేకాక ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు షాపులో నకిలీ ఎరువులు ఉన్నాయన్న అనుమానాలు లేకపోలేదన్నారు. దీంతో పాటు ప్రభుత్వం నుంచి సరఫరా చేసే ఎరువులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం నిర్ణయించి ధరలకు విక్రయించడం లేదని తెలుస్తోందన్నారు. ముఖ్యంగా పై విషయాలను బేరీజు వేస్తే ఈ షాపు యజమాని రైతులకు బిల్లులు, రికార్డులు సక్రమంగా నిర్వహించలేదని తప్పుల తడకగా ఇతని వ్యవహార శైలి ఉందన్న ఆపోహ తమకు తలెత్తిందన్నారు. ముఖ్యంగా ఎరువుల షాపుల యజమానులు ఎవరైనా ప్రభుత్వ అధికారుల తనిఖీ నిమిత్తం వచ్చినప్పుడు వారికి సహకరించాలన్న సంగతి ప్రభుత్వ విధించిన నిబంధనల్లో ఉందన్నారు. ఈ సందర్భంలో వారు ఏ విధమైన పొరపాట్లు తప్పిదాలు అధికారుల పట్ల చేయకుండా ప్రభుత్వ అధికారులు అడిగే రికార్డులు ఇతర ఎరువులు, విత్తనాలకు సంబంధించిన బిల్లులను తక్షణమే చూపిచండం గాని ఇవ్వడం గాని చేయడం పరిపాటి అన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా సదరు షాపు యజమాని షాపు మూసివేసి ఉడాయించడం వెనుక అంతర్యమేమిటో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. ఇందుకు సదరు షాపు యజమాని షాపు తెరవాలంటే స్థానిక వ్యవసాయ అధికారి, విఆర్‌ఓల సమక్షంలో తెరవాల్సి ఉంటుందన్నారు. ఇతని డొంకతిరుగుడు పోకడను తాము తీవ్రంగా పరిగణించి దుకాణాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. మండలంలో ఏ ఫర్టిలైజర్ షాపువారైనా నకిలీ మందులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ శ్రీలత, పోలీసులు ఉన్నారు.

## ఘనంగా ఇందుకూరు జన్మదిన వేడుకలు

ముదిగుబ్బ, అక్టోబర్ 7 ప్రభాతవార్త



నారాయణరెడ్డికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

మండల వైసిపి నాయకులు, మాజీ మండల కన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అభిమానుల మధ్య ఆత్మీయంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పార్టీ కార్యాలయానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక బిసి నాయకులు మల్లాగుండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఉత్సాహంగా పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ మరిన్ని జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకోవాలని అభిమానులు ఆకాంక్షించారు.

## బిఆర్‌ఎస్‌ను ఏపి నుండి తరిమికొట్టండి

-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోముల ప్రకాష్

ముదిగుబ్బ, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సోముల ప్రకాష్

బిఆర్‌ఎస్ ఏపిలో పురుడు పోసుకోకుండా ఆది నుండే ఆ పార్టీని ఏపి ప్రజలు తరిమికొట్టాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోముల ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత ద్రోహి ఎవరైనా వున్నారంటే కెసిఆర్ అని కెసిఆర్ స్వార్థం కోసం ఎంతో మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నాడని ఉమ్మడి రాష్ట్రంగా వున్న ప్రజలను విడగొట్టి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రజలకు ద్రోహం చేశాడన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంగా వుండి ఎంతో అన్యోన్యంగా కలిసి జీవిస్తున్న ప్రజలను చూసి ఓర్వలేక వారి మధ్య నిప్పు పెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను నిట్టనిలువునా చీల్చిన కెసిఆర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ స్థాపించే నైతిక హక్కు లేదని తెలంగాణ విడిపోకముందు కేవలం తెలంగాణ ప్రజల కోసమే పొరాటం చేస్తున్నానే తప్పా నాకు ఎటువంటి పదవులు వద్దంటూ తెలంగాణ ఏర్పడితే ఎస్‌సిలను ముఖ్యమంత్రిని చేస్తామని మాయమాటలుచెప్పి పోరాటంలో ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకున్న వ్యక్తి కెసిఆర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వున్నప్పుడు తెలుగుతల్లికి చెప్పులహారతో అవమానించిన కెసిఆర్‌కు ఏపి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని ప్రజలకు మేలు చేయకుండా తన కుటుంబం కోసం స్వార్థం కోసం తెలంగాణ ప్రజల సొమ్ముతో జాతీయ పార్టీని స్థాపించడం తెలంగాణ ప్రజలకే సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో సినిమా షూటింగ్



సినిమా షూటింగ్ చూడటానికి తరలివచ్చిన మండల ప్రజలు

గాండ్లపెంట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

అంతేలే కథ సినిమాను మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో శుక్రవారం చిత్రీకరించారు. రీథియా క్రియేషన్ బ్యానర్‌పై డైరెక్టర్ ఎం శ్రీనివాస్ దర్శకత్వంలో తనీష్, వికాస్ హీరోలుగా సహార్ , అవంతి హీరోయిన్‌లుగా ఈ సినిమాను చిత్రీకరించారు. ఈ సందర్భంగా సినిమా డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతపది రోజులు నుండి మండలంలోని మలమీదపల్లి పరిసర ప్రాంతాల్లో వివిధ సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలిపారు. ముఖ్యమైన ఘట్టాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో తీస్తున్నట్లు ఆయన తెలిపారు. సినిమా షూటింగ్ చూడటానికి ప్రజలు మండలంలోని పలు గ్రామాల నుండి తరలివచాచరు. సినిమా షూటింగ్‌కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మల్లికార్జునరెడ్డి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## జలమిషన్ పథకం పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

మండలంలోని వెంకట రెడ్డి పల్లి గ్రామంలో జల మిషన్ పథకం కింద దాదాపు 27 లక్షల రూపాయలతో గ్రామంలో ఇంటిం టికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగారావు, ఆర్‌డబ్లు య్ఎస్ ఆంజనేయులు, ఆలూరు రామచంద్రారెడ్డి, జెడ్‌పిటిసి సరస్వతమ్మ, రామశేఖర్, సజ్జలదిన్నె రాజు, వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## హనుమద్‌వాహనంపై విహరించిన శ్రీవారు

తాడిపత్రి అర్బన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త



పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకట రమణస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు శుక్రవారం ఉదయం సర్వభూపాళ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి అర్చకులు మురళిస్వామి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి సాయంత్రం హనుమద్ వాహనంపై పురవీధుల్లో మేళతాళాలు, బాణసంచా నడుమ ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఊరేగింపులో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు జరిపారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఓ సుబ్రమణ్యం, సభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మీదేవి, మద్యాల లత, సందేపాకుల రమాదేవి, మల్లెల నారాయణమ్మ, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రోడ్లపై వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి


పుట్లూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త



అధికారులకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గత 5 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లోని సిమెంట్ రోడ్లపై వర్షం నీరు నిలుస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంతే కాకుండా దోమల ఉధృతి ఎక్కువపై విష జ్వరాల బారినపడు తున్నారని బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎఓ శ్రీధర్, ఇఓఆర్‌డి ఆనంద్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 23 పంచాయతీలు వున్నాయని గత 5 రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని వాటి కారణంగా గ్రామాల్లో సిమెంట్ రోడ్లపై వర్షం నీరు నిల్వ వుండడం వృద్ధులు, పిల్లలు నడవడానికి భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాలకు 20 లక్షలు నిధులు మంజూరు చేశామని చెబుతున్నప్పటికి పారిశుధ ్యం నివారణ చర్యలు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని, ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులకు తగు సూచనలు చేసి రోడ్డుపైన వర్షం నీరు తొలగించి, దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంద శ్రీనివాసులురెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, కిసాన్‌మోర్చా, జిల్లా జనరల్ సెక్రటరీ కె.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దబ్బర వెంకటస్వామినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్‌ఐ కిరణ్‌కుమార్‌కు ఆత్మీయ సన్మానం



ఎన్‌ఆర్‌ఐ కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

భవన నిర్మాణకార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, తాడిపత్రి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌ఆర్‌ఐ కిరణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఆపదలో వున్న పేద భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకున్న ఎన్‌ఆర్‌ఐ కిరణ్‌కుమార్‌కు ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. చదువు వుంటే ఏదైనా సాధించవచ్చని ఆయన తెలియచేశారు. అనంతరం ఆయనను కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్, ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్, బేల్దారి సంఘం అసోసియేషన్, వెల్డింగ్ అసోసియేషన్, గ్రానైట్ అసోసియేషన్, పెయింటర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నబిరసూల్, పీర, వెంకట్, అమర్, బాబా, కోనేటి రవి, రంగనాథ, గజనబి, గంగయ్య, నారాయణస్వామి, ప్రసాద్, సూరి, రామకృష్ణ, రవి, గుర్రప్ప, ఓబులేసు, కుళ్లాయప్ప, యాసిన్, రఫి, గౌస్, షరీఫ్, నాయుడు, నారాయణస్వామి, జమల్, నందగోపాల్, భార్గవ్, బుగ్గచంద్ర, వెంకటనారాయణ, రహీం, గంగయ్య, నాగరాజు, హాజి, నాగరాజు, మోహన్, హరికృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

## రూ.50 వేలు ఆర్థిక సాయం

బాధితుని తండ్రికి నగదు అందచేస్తున్న మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి



యాడికి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన రవికుమార్‌నాయుడు కుటుంబానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, తదితర వైకాపా నాయకులు శుక్రవారం 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. రాయలచెరువు గ్రామానికి చెందిన అమిలినేని శ్రీనివాసులునాయుడు కుమారుడు రవికుమార్‌నాయుడు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందాడు. దీంతో చికిత్స కోసం లక్షలాది రూపాయలు వెచ్చించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార ్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రవికుమార్‌నాయుడు ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని రవికుమార్‌నాయుడు కుటుంబానికి 50 వేల రూపాయలను అందచేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, తలారి నాగేష్, తలారి శివయ్య, డీలర్ రషీదు, మెడికల్‌షాపు రవి, నారాయణరెడ్డి, రంగనాయకులరెడ్డి, హనుమంతరెడ్డి, రంగా, మహేంద్ర, అమినేని రామాంజి, ఎసి వెంకటనాయుడు, అమిలినేని నరసింహులు తదితరులు రవికుమార్ నాయుడు ఇంటి వద్దకు వెళ్లి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందచేశారు.

## రూపాను సన్మానించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త



రూపాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని పార్లమెంట్‌లో ఆంగ్లంలో ప్రసంగించిన తాడిపత్రి మండలం గన్నెవారిపల్లికాలనీకి చెందిన మిద్దె రూపాను శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వారి ఇంటికి వెళ్లి రూపాను సన్మానించి అభినందనలు తెలియచేశారు.

## రామచంద్ర మృతి పట్ల వైసిపి నేతల సంతాపం

పుట్లూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త



రామచంద్ర భౌతికకాయాన్ని సందర్శిస్తున్న సిఇఓ ఆలూరు సాంబశివారెడ్డి

మండలంలోని కడవ కల్లు గ్రామానికి చెందిన రామచంద్ర గురువారం రాత్రి మోటర్‌సైకిల్‌పై వెళుతూ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమీషన్ సిఇఓ ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపిపి రాఘవరెడ్డిలు అనంత పురం ఆసుప త్రికి వెళ్లి రామచంద్ర మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా వుంటామని భరోసా ఇచ్చారు. రామచంద్ర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తీవ్ర విషాదంలో వున్న తల్లిదండ్రులు తన కుమారుడి నేత్రాలను దానం చేసి ఆదర ్శంగా నిలిచారు.

## రైతులకు పరిహారం అందేలా చూడాలి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త



ఎఓకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఇటీవల కురుస్తున్న వర్షాలకు పత్తితో పాటు వివిధ రకాల పంటలకు పూర్తిగా నష్టం వాటిల్లిందని వెంటనే అధికారులు స్పందించి నష్ట పోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి మహితాకిరణ్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార ్యక్రమంలో రైతు సంఘం తాడిపత్రి మండల కమిటీ రాజారామిరెడ్డి, జయశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డుపై మురుగునీరు - పాదచారులకు ఇబ్బందులు

రోడ్డుపై నిలిచిన వున్న మురుగునీరు



యాడికి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

రోజుల తరబడి రోడ్డుపై మురుగునీరు నిలబడడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంత్రాలవీధి, రజకవీధి, కొండకింద ప్రజలు ప్రతిరోజు కెనరాబ్యాంకు వీధి నుండి వస్తూ పోతుంటారు. అయితే ఇక్కడ రోడ్డుపై మురుగునీరు నిల్వ వున్న కారణంగా నడవాలంటేనే జంకుతున్నారు. నెల రోజుల క్రితం వరకు కార్మికులు శుభ్రం చేసి, అనంతరం విడిచి పెట్టారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పట్టించుకుని మురుగునీరు నిల్వ వుండకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సంధ్యారాణీ ఆత్మహత్యకు కారకుడైన నిందితుడిని శిక్షించాలి

రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థినీలు



నల్లచెరువు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి, ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం జాతీయ రహదారిపై కూర్చొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తనకల్లు మండలం ఎర్రబల్లికి చెందిన మైనర్ బాలిక ఇంటర్మీడియట్ చదువుతున్న సంధ్యారాణి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. సంధ్యారాణీ ఆత్మహత్యకు కారణమైన నల్లచెరువు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి టిడిపి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాళ్లపల్లి ఇంతియాజ్ అనే వ్యక్తిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని రోడ్డుపై విద్యార్థులు నిరసనకు దిగారు. ఎస్సై వరలక్ష్మీ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నామని, నింధితుడికి కఠినంగా శిక్షపడేలా చేస్తామని సర్దిచెప్పి నిరసన విరమింప చేశారు.

## దుర్గమ్మ ఆలయానికి ఎమ్మెల్యే విరాళం

నంబులపూలకుంట, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జౌకల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయంలో విగ్రహ ఏర్పాటుకు గురువారం ఎంపిపి రాము, నాయకులు తిరుమల నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి రూ. 20వేల రూపాయలు విరాళం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నాయకులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి తిమ్మారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్ ఓబులరెడ్డి, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే జీవోను సరి చేసి విడుదల చేయాలి

- వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

రేషనలైజేషన్‌లో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 48 ఉన్నత పాఠశాలల్లో పిడి పోస్టులను రద్దు చేయడం చాలా దారుణం. ప్రతి పాఠశాలలో, ప్రతి విద్యార్థికి వ్యాయామ విద్య అందే విధంగా పిడి పోస్టులను మంజూరు చేయకపోగా, ఉన్న పాఠశాలల్లోనే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పోస్టులను రద్దు చేయడం ఏ మాత్రం సమంజసం కాదనిజిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎపిఎస్‌ఎపిఇఎ అధ్యక్షులు కె.నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కన్వీనర్ శ్రీనివాసులు, ట్రెజరర్ శ్రీదేవి, రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌గోపాల్‌రెడ్డి, సరళదేవి, కేశవమూర్తిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు పత్రిక విలేకర్లతో మాట్లాడుతూ.. దీని వల్ల ఎంతో మంది క్రీడాకారులను కోల్పోతామని, విద్యార్థులకు సరైన వ్యాయామ విద్య లేక మానసిక రుగ్మతలకు గురి అవుతారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఈ జీఓను సరిచేసి, ప్రతి పాఠవాలలో డిపి పోస్టులు ఉండే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

